# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 56 | వరంగల్ | ఆదివారం, 09 నవంబర్ 2025 | పేజీలు : 03




ఘనంగా సీఎం బర్త్ డే 2లో..



## రోడ్డుపైకి వచ్చిన రిజర్వాయర్ నీళ్లు

- ఇబ్బందులు పడుతున్న రైతులు, వాహనదారులు
- బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్న స్థానికులు

3 లో




# ఆయన తీరుపై అంతా ఫైర్!

- ఫైర్ అధికారి పని తీరుపై సర్వత్ర విమర్శలు
- అధికారి బాటలోనే సిబ్బంది కూడా..
- చర్యలకు వెనకాడుతున్న అధికారులు..?

ఆపద సమయంలో రక్షించి ప్రజలకు మనోధైర్యం కల్పించాల్సిన ఫైర్ అధికారులు, సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించడం లేదనే వాదన వినిపిస్తుంది. డ్యూటీలు నిర్వర్తించకుండా డుమ్మా కొడుతూ.. జల్సాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

*- పాలకుర్తి వాణి, మహబూబాబాద్*

2


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | ఆదివారం, 09 నవంబర్ 2025



# ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పాలకుర్తి వాణి, (కొడకండ్ల, పాలకుర్తి) :** జనగామ జిల్లా వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని శనివారం నిర్వహించారు. కొడకండ్ల, పాలకుర్తిలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొన్నారు. మండలాల అధ్యక్షులు సురేష్ నాయక్, కుమారస్వామి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తూ, ఏ ముఖ్యమంత్రి చేయని, సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. సమయపాలన పాటిస్తూ, తెలంగాణ ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పొందుతున్న వ్యక్తి అని తెలుపారు. పాలకుర్తిలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మంజుల భాస్కర్ కేక్ కోసి నాయకులకు పంచారు. బ్లాక్ అధ్యక్షుడు సత్యనారాయణ, మోలుగురి యాకయ్య, భాస్కర్ నాయక్, అశోక్ రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆగమ జ్యోతిష్య పండితులకు బిరుదులతో సన్మానం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఆగమ జ్యోతిష్య పండితులు దేవగిరి సంతోష్ శర్మ, దేవగిరి శ్యామ్ శర్మ లను కాంచీ కామకోటి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి బిరుదులతో ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా కేంద్రం ఎస్ఎన్పి అగ్రహారంలో శ్రీ గంగా పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి శతాబ్ది మహోత్సవాల్లో వారికి ప్రధానం చేశారు. ఈ మహోత్సవాలలో మహా రుద్రాభిషేకం, కోటికుంకుమార్చన, శతచండీయాగం, మహాకుంభాభిషేకం, శైవాగమ ఆచారాలు ఘనంగా సాగాయి. శ్రీ కాంచీ కామకోటి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారు స్వయంగా పాల్గొని యాగ ఆచార్యులుగా వ్యవహరించిన ప్రముఖ ఆగమ జ్యోతిష్య పండితులు దేవగిరి సంతోష్ శర్మ కి "శైవాగమ విజ్ఞాన భాస్కర", శ్యామ్ శర్మ కి "శైవాగమ ధర్మాచరణ శ్రీకర" అనే గౌరవ బిరుదులను పీఠాధీశ్వరులు ప్రదానం చేశారు. పాలకుర్తి వాసులకు బిరుదులు ఊరించడంతో సామాజిక మాధ్యమాల్లో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.






## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** హనుమకొండ జిల్లా పరిధిలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి శనివారం పరిశీలించారు. ధర్మసాగర్ మండలం ఉనికి చర్ల, ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను నిర్వాహకులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అమ్మకానికి ధాన్యాన్ని తీసుకు వచ్చిన రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాట్లు, కొనుగోలు ప్రక్రియ సంబంధించిన వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని నిర్వాహకులకు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సూచించారు.

# ఆయన తీరుపై అంతా ఫైర్!

- ఫైర్ అధికారి పని తీరుపై సర్వత్ర విమర్శలు
- అధికారి బాటలోనే సిబ్బంది కూడా..
- చర్యలకు వెనకాడుతున్న అధికారులు..?

**పాలకుర్తి వాణి, మహబూబాబాద్ :** ఆపద సమయంలో రక్షించి ప్రజలకు మనోధైర్యం కల్పించాల్సిన ఫైర్ అధికారులు, సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించడం లేదనే వాదన వినిపిస్తుంది. డ్యూటీలు నిర్వర్తించకుండా డుమ్మా కొడుతూ.. జల్సాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో మరిపెడ, డోర్నకల్ రెండు ఫైర్ స్టేషన్లకు ఒక్కరే ఫైర్ అధికారి ఉన్నారు. ఖమ్మం నుండి డోర్నకల్ కు అప్ అండ్ డౌన్ జర్నీకే సమయం సరిపోతుంది. ఒక్కచోట ఫైర్ అధికారిగా చేయడానికి సతమతమవుతున్న అధికారికే మరిపెడ స్టేషన్ కు సైతం ఇన్చార్జి అధికారిగా బాధ్యతలు ఇవ్వడంతో సదర్ అధికారి రెండు స్టేషనులను పర్యవేక్షించి సిబ్బందితో పని చేయించడంలో విఫలమవుతున్నారు. పేరుకే ఫైర్ అధికారిగా ఉంటూ.. అక్కడ.. ఇక్కడ.. నేనే ఉంటా.. జిల్లా అధికారికి చేదోడు వాదోడుగా ఉంటూ.. రెండు స్టేషన్లో మామ అనిపిస్తున్నాడు.

### ఫైర్ అనుమతులు విచ్చలవిడిగా..

నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా ఫైర్ అనుముతులను ఇచ్చేస్తున్నారు ఆయా అధికారి. ఫైర్ అనుమతి ఇచ్చేముందు నిబంధనలకు లోబడి గైడ్లైన్స్ ఉందా? లేదా? నేరుగా పరిశీలించాల్సి ఉంది. కానీ అలాంటి ఏవీ లేకుండానే తమ ఇష్టానుసారంగా ఫైర్ అనుమతులను ఇచ్చేస్తున్నారు. ప్రతిరోజు సమయపాలన పాటించి వీధులకు హాజరు కావలసిన ఫైల్ స్టేషన్ లో ఉద్యోగులు సిబ్బంది కొందరు విధులకు డుమ్మా కొడుతూ.. విలాసాలకు తిరుగుతున్నారు. మరి కొందరు సరదా జీవితాన్ని గడుపుతూ చెరువులు వాగుల్లో చేపల వేటకు వెళుతున్నారు. ప్రజలకు





అందుబాటులో ఉండకుండా తమ సొంత ఆలోచనలను పదును పెడుతూ జలసాలకు తిరుగుతున్నారు.. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలంటున్నారు.

### ప్రభుత్వ వాహనాల వాడకం!

వీధుల్లో ఉన్నప్పుడు.. ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ వాహనాలను ఉపయోగించాల్సి ఉంది. కానీ ఇక్కడ ఫైర్ ఆఫీసర్ల రూటేజ్ సపరేట్.. తమ వ్యక్తిగత అవసరాల కోసం సైతం ప్రభుత్వ వాహనాన్ని వాడుకుంటున్నారు.. స్టేషన్ పరిధి నుంచి వాహనం దాటకూడదు.. అలాంటిది సదరు అధికారి ఏకంగా ప్రతిరోజు తన ఇంటికే తీసుకెళుతున్నారు.. ఈ విషయం జిల్లా ఉన్నంత అధికారులకు తెలిసిన ఎవరికి పట్టనట్టుగా ఉంటున్నారు. ఆయా అధికారి పని తీరుపై ఓ ఉన్నతాధికారిని వివరణ కోరగా.. తమ దృష్టికి వచ్చిందని, ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాలవల్ల ఈ మధ్యకాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. వాటిని నివారించుటకు, నేరల నియంత్రణకు, నేరస్తులను గుర్తించడానికి, రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు ఆగకుండా వెళ్లిన వాహనాలు గుర్తించడానికి శనివారం ఎస్సై ప్రమోద్ కుమార్ చర్యలు చేపట్టారు. పెద్దవంగర మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో 6 సిసి కెమెరాలను ప్రమోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలో అన్ని గ్రామలలోని ముఖ్య కూడళ్లలో సిసి కెమెరాల ఏర్పాటుకు విద్యావంతులు, ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



# రోడ్డుపైకి చేరిన రిజర్వాయర్ నీరు

- ఇబ్బందులు పడుతున్న రైతులు, వాహనదారులు
- బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్న స్థానికులు



**పాలకుర్తి వాణి, నర్మెట :** జనగామ జిల్లా నర్మెట మండలంలోని వెల్దండ, కేశిరెడ్డిపల్లి రహదారి పై వర్షపు నీటితో పాటు రిజర్వాయర్ నీరు చేరి రాకపోకలు నిలిచిపోవడంతో రైతులు, వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రిజర్వాయర్ నిర్మాణ సమయంలోనే బీటీ రోడ్డును ఎత్తుగా నిర్మించాలన లేదా రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేందుకు ఇబ్బందులు రాకుండా బ్రిడ్జి నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.శనివారం రోడ్డు పైకి చేరిన నీటిలో రైతులు, గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. బచ్చన్నపేట నర్మెట మండలాలను కలిపి రోడ్డుపై నీరు చేరడంతో సుమారు 10 కిలోమీటర్ల మేరకు దూరం పెరుగుతుంది. దీంతో వాహనదారులకు, రైతులకు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు తమ వ్యవసాయ బావుల వద్దకు వెళ్లాలంటే నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ట్రాక్టర్లపై వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి రావాల్సి వస్తుంది. వెంటనే సంబంధిత అధికారులు రోడ్డు ఎత్తును పెంచాలని కోరుతున్నారు. గతంలో రిజర్వాయర్లో రోడ్డు పక్కన విద్యుత్ వైర్లు తెగిపడి విద్యుత్ షాక్తో పాడి గేదీలు 5 మృత్యువాత పడ్డాయి. దీంతో సుమారు రైతుకు రూ.5 లక్షల మేర నష్టం వాటిల్లింది. రిజర్వాయర్ పరిధి దాటి నీరు పట్టా భూముల్లోకి చేరడంతో వేసిన పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదు. దీంతో రైతులు తమ పంటలు నీటిలో మునిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసినా అధికారులు స్పందించడం లేదని వాపోతున్నారు. వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తమ భూములను కాపాలని కోరారు.



**వ్యవసాయ బావికి ట్రాక్టర్ మీద పోతున్నాం..**

ప్రతి రోజు వ్యవసాయ బావి వద్దకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. బావి వద్ద పశువులు, పాడి గేదేలు ఉన్నాయి. పొద్దుకు రెండు మూడు సార్లు అక్కడికి వెళ్లాకుండా ఉండలేము. ఉదయం పూట, సాయంత్రం వేళలో బావి కాడ నుండి పాలు తీసుకువచ్చేందుకు ట్రాక్టర్పై వెళ్లాల్సి వస్తుంది. అధికారులు వెంటనే రోడ్డును పైకి లేపి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

- వంగ భూపాల్ రెడ్డి, రైతు వెల్దండ

# కాంగ్రెస్‌తోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి

- గడపగడపకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** బంజర హిల్స్ నియోజకవర్గంలోని బోరబండ డివిజన్లో 330, 331,334 స్వరాజ్ నగర్, వినాయక రావు నగర్ బూతులలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి బూతులలో ఇంటింటా గడపగడప ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నియోజకవర్గంలో అందరి కలిసిపోయే వ్యక్తి వల్లాల నవీన్ యాదవ్ చేతి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ను అసెంబ్లీలో పంపిస్తే జూబ్లీ హిల్స్ అభివృద్ధి చెందుతూ అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలతో 6 గ్యారెంటీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలతో బూతులలో ఓటర్ల వాడలలో ఇంటింటా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ అన్నకు మంచి ఆదరణ, గుర్తింపు లభిస్తుందని తెలిపారు. నవీన్ యాదవ్ గెలుపు ఖాయం అయిందని ధీమా వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఈ ఊపు లో బిఆర్ఎస్ కారు పంచర్తై షెడ్డు కు పోయిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే మురికి కాలువలో వేసినట్టు అవుతుందని అన్నారు. సైడ్ టు బోరబండ శ్రీ మల్లికార్జున ఆలయంలో.స్వామి ఆలయంలో పాలకుర్తి,ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పూజ నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నియోజకవర్గంలో ప్రచారంలో ముందున్నందుకు ఓటర్లను ఆకర్షించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర కోఆర్డినేటర్ పులి గణేష్ గౌడ్, చాపల అనిత రెడ్డి, ఉష మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తొర్రూరు, శ్యామ్ సుందర్ రెడ్డి, నాగరాజు క్రాంతి, అయితే రాజు, ధన్యవాదాలు తెలిపినారు అదే కాలనీలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూల వేసిన బీసీ బిడ్డ, అన్ని సమాజక వర్గాల ను కలుపుకపోయే వ్యక్తి నవీన్ యాదవ్ ని గెలిపించాలని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పాపన్న సాక్షిగా రాష్ట్ర కోఆర్డినేటర్ ఒబిసి, టీపిసిసి పులి గణేష్‌గౌడ్, ఏఎంసి డైరెక్టర్ దేశ గాని నాగరాజ్ గౌడ్, ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి పూర్వ వైస్ ఎంపీపీ పాలకుర్తి మండల కాంగ్రెస్ కోఆర్డినేటర్. కొడకండ్ల డైరెక్టర్, గిరగాని క్రాంతి, ఏఎంసి డైరెక్టర్, అయితే రాజు, ఉష, అనిత పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి

# పుట్టినరోజు వేడుక

**పాలకుర్తి వాణి, పెద్దవంగర:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల నాయకుల ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ కేకు కట్ చేసి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తీసుకోచ్చి అట్టడుగు బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిచింన ఘనత సీఎంకు చెందుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ గోపాల్ నాయక్, మండల సీనియర్ నాయకులు సంకీపెల్లి రవీందర్ రెడ్డి, తోటకూరి శ్రీనివాస్ టౌన్ అధ్యక్షులు అనపురం శ్రీను, యూత్ ఉపాధ్యక్షులు ఆవుల మహేష్, చిలుక సంపత్ పోచంపల్లి మాజీ ఎంపిటీసీ సోమన్న, మాజీ ఉపసర్పంచ్ శేఖర్, సోమనర్సయ్య, పంతులు నాయక్, రవి కందుల యాకయ్య, జాటోత్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

**శాతపురంలో...**

పాలకుర్తి వాణి, పాలకుర్తి: మండలంలోని శాతాపురం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు ప్రత్యేక కేక్ కట్ స్థానికులకు పంచిపెట్టారు. శ్రీనివాస్, యాకయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# హరీశ్‌రెడ్డి తండ్రికి కవిత పరామర్శ



**పాలకుర్తి వాణి, భూపాలపల్లి :** తెలంగాణ జాగృతి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మాడ హరీష్ రెడ్డి తండ్రి లక్ష్మ రెడ్డి గారు నిన్న అనారోగ్యం తో హన్మకొండ లోని అజరా హాస్పిటల్ లో చేరడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా లో జనం బాట కార్యక్రమం లో ఉన్నా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవితకి విషయం తెలియటంతో ఈ రోజు ఉదయం అజరా హాస్పిటల్ కి చేరుకొని మాడ హరీష్ రెడ్డి తండ్రి లక్ష్మ రెడ్డి ని పరామర్శించారు. అనంతం డాక్టర్స్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341